

మూసేసిన మంజీరా అభయారణ్యం పార్క్



పక్షులు లేక వెలవెలబోతున్న పక్షుల సంరక్షణ కేంద్రం

వినిపించని పక్షుల కిలకిలలు

గతంలో మంజీరా అభయారణ్యం ఆవరణలో పక్షుల సంరక్షణ కేంద్రంలో పదుల సంఖ్యలో పక్షులు ఉండేవి. దేశీయ, విదేశీ పక్షులు సైతం ఇక్కడ సంరక్షించేవారు.వాటిలో లవ్‌బర్డ్స్, సిల్వర్ పీజంట్ బర్డ్ , కాక్ టెయిల్ బర్డ్, ఆస్ట్రేలియన్ పీకాక్, అడవి కోళ్ల వంటి పక్షులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవి. వీటిని చూడటానికి సంగారెడ్డి చుట్టూ పక్కల వారితో పాటు హైదరాబాద్ ప్రాంతవాసులు కూడా వస్తుంటారు. కానీ ఇప్పుడు ఆ కిలకిలలు వినిపించటం లేదు. రెండు మూడు లవ్‌బర్డ్స్ తప్ప మిగతా పక్షులన్నీ చనిపోయాయి. నిధుల కొరతతో వాటికి సరైన సంరక్షణ లేకుండా పోయింది. సిబ్బంది కొరత కారణంగా పార్కును సైతం మూసి ఉంచుతున్నారు. దీంతో మంజీరాకు వచ్చిన పర్యాటకులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

32 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



శస్త్రచికిత్సలు చేయించుకుని బాధితులు

నారాయణఖేడ్: సత్యసాయి మందిరంలో ఈ నెల 20న సత్యసాయి సేవాసమితి, హైదరాబాద్ నానక్‌రాంగూడలోని శంకర కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 127 మంది హాజరయ్యారు. అందులో 51 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. వారిలో 48 మందిని శస్త్ర చికిత్సల కోసం శంకర ఆస్పత్రికి తీసుకెళ్లారు. వారిలో 32 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించి ఖేడ్‌కు తీసుకువచ్చారు. మిగిలినవారికి ఆదివారం శస్త్ర చికిత్సలు చేయించి తీసుకురానున్నట్లు శంకరప్ప తెలిపారు.

క్లుప్తంగా

ఉత్సవాలకు రండి



మంత్రి దామోదరకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న బాధ్యులు

నారాయణఖేడ్: పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తా సమీపంలో నూతనంగా నిర్మించిన మార్కండేయస్వామి దేవాలయ ప్రారంభోత్సవం మార్చి 3 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆహ్వాన పత్రికను శనివారం ఖేడ్ పద్మశాలీ సంఘం బాధ్యులు మంత్రి దామోదర రాజనర్సింహ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాలకు హాజరు కావాలని మంత్రిని కోరారు. వారివెంట జహీరాబాద్ ఎంపీ సురేష్‌షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఉన్నారు.

పూర్వ బాల్య సంరక్షణ దినోత్సవం



కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు

మునిపల్లి(అందోల్): పూర్వ బాల్య సంరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండలంలోని చీలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు కార్నర్స్ అసెస్మెంట్ కార్డ్స్ ఆటలు మెటీరియల్ తయారు చేసుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలతో పాటు ఆటాపాటల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శైలజ, అంగన్‌వాడీ టీచర్ సూజాత, తల్లిదండ్రులు ఉన్నారు.

యువతి వివాహానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న కమిటీ బాధ్యులు

నారాయణఖేడ్: పట్టణానికి చెందిన ఓ పేద ముస్లిం కుటుంబం తమ కూతురి వివాహం చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ముస్లిం కమిటీ బాధ్యులు స్పందించి వారికి రూ.22,500 ఆర్థిక సాయం, క్వింటా బియ్యం అందజేశారు. కమిటీ బాధ్యులు ఇమ్రాన్, అజీం, అజీంఖురేషి, సద్దాం, ఆసీఫ్, జమీల్, ఇసాక్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

ప్రిన్సిపాల్ నవనీత



ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించి, నీటిని తాగుతున్న నిర్వాహకులు

పటాన్‌చెరు టౌన్: దాతల సహకారం అభినందనీయమని ప్రిన్సిపాల్ నవనీత అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి మహాత్మాజ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి పాశమైలారానికి చెందిన జె.కె ఫెన్నర్ పరిశ్రమ ఆర్వోప్లాంట్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ మేనేజర్ శ్రీ వెంకట్‌నాయుడు, డిప్యూటీ మేనేజర్ దుర్గాప్రసాద్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: మండలంలోని చల్లగిద్ద తండాకు చెందిన మీరాబాయికి వైద్యఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ.51వేలు మంజూరయ్యాయి. సంబంధించిన చెక్కును శనివారం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. కల్హేర్ మండలం కృష్ణాపూర్ రాములు తండ్రి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను భూపాల్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు అలీ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

మురికి కాల్వలో పేలుళ్ల కలకలం

- టపాసులను తలపించేలా శబ్దం
- భయాందోళనలో మూసానగర్ కాలనీవాసులు
- సోడియం లేదా లిథియం ముక్కలు పడేసి ఉంటారని అనుమానం

జహీరాబాద్: పట్టణంలోని మూసానగర్ కాలనీలోని మురికి కాల్వలో టపాసుల పేలుళ్లను తలపించేలా శబ్దం సంభవించింది. శనివారం ఉ. 10 గంటల ప్రాంతంలో అడపాదడపా పేలుళ్లు సంభవించడంతో కాలనీ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పేలుళ్ల శబ్దంతో పాటు మంటలు చెలరేగాయి. కాలనీవాసులు మురికి కాల్వ వద్దకు వెళ్లి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ రవీందర్‌లు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారి మాట్లాడుతూ.. టపాసులకు సంబంధించిన పదార్థాలు ఎవరైనా పారవేసి ఉండవచ్చని, అవి పేలి ఉంటాయని తెలిపారు. అలాగే, రసాయన శాస్త్రం లెక్చరర్లు మాట్లాడుతూ.. సోడియం లేదా లిథియం ముక్కలు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా పారవేసి ఉన్నా వాటికి తేమ తగిలి పేలే గుణం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బంది సైతం పరిశీలించారు. ప్రజలు భయపడాల్సిన పని లేదని అధికారులు కాలనీవాసులకు ధైర్యం చెప్పారు. పేలుళ్లు ఆగిపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



టపాసుల మాదిరిగా వస్తున్న పేలుళ్లు

రేవంత్‌రెడ్డికి బీసీలు రుణపడి ఉంటారు

నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగణన దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ నేత నీలం మధు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. శనివారం ప్రజాభవన్‌లో సీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ నాయకుల సమావేశానికి మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో వినతిపత్రం అందజేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లుపెట్టే అంశం, సంక్షేమ పథకాలపై చర్చించారు. అలాగే, ప్రత్యేకంగా మరొకసారి స్పెషల్ కులగణన డ్రైవ్‌ను ఏర్పాటు చేసిన విషయంపై మాట్లాడారు. సమావేశానికి హాజరైన పలువురు బీసీ నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. యావత్ దేశం అబ్బురపడేలా నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో చట్టబద్ధత తర్వాత అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ నాయకులు పాల్గొన్నారు.



సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నీలం మధు

పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తాం

నారాయణఖేడ్: పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం ఖేడ్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డితో కలిసి పట్టభద్రులతో సమావేశమయ్యారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. ఏడాదిలోనే ప్రభుత్వం 54 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ఎంపీగా సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేగా తాను, ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి తోడైతే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అభ్యర్థి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళ్తుందన్నారు. తనను గెలిపించాలని కోరుతూ మేనిఫెస్టోలో పొందుపర్చిన విషయాలను సమగ్రంగా వివరించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్‌పాటిల్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, నాయకులు శంకర్ ముదిరాజ్, తాహెర్, వివేకానంద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి, నరేందర్‌రెడ్డి

ఉత్సవాల ఏర్పాట్లకు వినతి

జిన్నారం (పటాన్‌చెరు): గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో 26న మహాశివరాత్రిని పురస్కరించుకొని దుర్గభవాని ఆలయంలో ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సురేందర్ సింగ్ తెలిపారు. ఈ మేరకు ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలని శనివారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజ్‌పుత్ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ సింగ్, బజరంగ్‌సింగ్, కిషోర్ సింగ్, సుదర్శన్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి సూరికృష్ణ

జహీరాబాద్: విద్యార్థులు చట్టాలపై తగిన అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ అన్నారు. శనివారం కోహీర్ మండలంలోని పిచరాగడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చదువుతో పాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో వచ్చే సమస్యలను అధిగమించడానికి చట్టాలు తోడ్పడతాయని సూచించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్టు, ఉచిత న్యాయ సేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాది పాండురంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



విద్యార్థులతో ఉపాధ్యాయుల బృందం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని నిజాంపూర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా సంజయ్, ఎంఈఓగా ప్రేమ్‌కుమార్, హెచ్‌ఎం నిహారిక, ఉపాధ్యాయులుగా మమత, శ్రీవిద్య సాత్విక, మనూష , ఘనసింధు, సిల్వన, ప్రణతి, సాయి సహస్ర వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. బోధనలో ప్రతిభను చాటిన విద్యార్థులను హెచ్‌ఎం అభినందించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవనీత, సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలంలో బీజేపీ నాయకుల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. శనివారం మండలంలోని మాదారం, మంత్రికుంట, నల్తూర్ గ్రామాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పద్మారావు, వికాస్ సింగ్, ప్రసాద్ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న జగన్ రెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ **డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా నిరసన**

జిన్నారం (పటాన్‌చెరు): గుమ్మడిదల మున్సిపాలిటీ ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా చేస్తున్నా నిరసనలు 18వ రోజుకు చేరాయి. గుమ్మడిదల, నల్లవల్లి, ప్యారానగర్, గ్రామాల్లో రిలే నిరాహార దీక్షలు శాంతియుతంగా కొనసాగుతున్నాయి. దీక్షలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని బైటాయించారు. శనివారం ఆయా గ్రామాల యువకులు డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కళాకారులు ఆటాపాటలతో నిరసన కారులను ఉత్తేజపరిచారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు విరమించే వరకు దీక్షలు ఆపేదే లేదన్నారు.

◆ **సందడిగా అకాడమిక్ ఫెయిర్**

జహీరాబాద్ టౌన్: పస్తాపూర్ ఆర్ఎల్ఆర్ స్కూల్‌లో శనివారం అకాడమిక్ ఫెయిర్ నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఆర్.లక్ష్మారెడ్డి ఫెయిర్‌ను ప్రారంభించారు. నర్సరీ నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులు వివిధ అంశాల్లో తయారు చేసిన నమూనాలను ఫెయిర్‌లో ప్రదర్శించారు. విద్యార్థులు 430 నమూనాలను తయారు చేయగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఆసక్తిగా పరిశీలించారు. ఉత్తమమైన ప్రాజెక్టులను ఎంపిక చేసి బహుమతులను అందజేస్తామని ప్రిన్సిపాల్ కవిత రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రమేష్, శ్రీదేవి, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

◆ **నేడు చింతకుంటలో చికెన్ ఫ్రీ**

జోగిపేట(అందోల్): అందోల్ మండలంలోని చింతకుంట గ్రామ శివారులోని డీసెంట్ పౌల్ట్రీ ట్రేడర్స్‌లో ఆదివారం సా. 4 గంటలకు చికెన్ మేళా నిర్వహిస్తున్నట్లు ట్రేడర్స్ యజమాని ఎండీ ఖాలీద్ తెలిపారు. శనివారం జోగిపేటలో స్థానికంగా పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఉచితంగా చికెన్ కర్రీ, ఉడకబెట్టిన గుడ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

◆ **చికెన్, గుడ్లుపై అవగాహన**

జహీరాబాద్: చికెన్‌పై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను కొట్టిపారేస్తూ చికెన్, కోడి గుడ్లను ప్రజలకు అందజేశారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో పౌల్ట్రీ బ్రీడర్స్ కోఆర్డినేషన్ అసోసియేషన్, జాతీయ కోడిగుడ్ల సమన్వయ సమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..70 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద బర్డ్ ఫ్లూ వైరస్ చనిపోతుందన్నారు. అలాంటిది మన దేశంలో 100 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే ఎక్కువ వేడిలోనే వండుతారన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా అత్యంత ప్రొటీన్స్ ఉండే గుడ్డు, చికెన్‌ను నిస్సందేహంగా తినాలని కోరారు.

◆ **లక్ష్మీనరసింహస్వామికి పూజలు**

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలం సోలక్‌పల్లిలో లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం జాతరలో మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బీరప్పయాదవ్, స్థానిక నాయకులు ప్రభాకర్‌రెడ్డి, దేవేందర్ గౌడ్, ఆది రామకృష్ణ పాల్గొన్నారు.

◆ **ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో విఫలం**

జహీరాబాద్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి, టీచర్స్ నియోజకవర్గం నుంచి కొమురయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల బీజేపీ సహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 హామీలు చెవిలో పువ్వులు పెట్టే మాటలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. ప్రజాస్వామ్య చరిత్రలో 14 నెలల లోపే ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే కాంగ్రెస్ పార్టీయే అన్నారు. కర్ణాటకలోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణంలో కూరుకుపోయిందని ఆరోపించారు. అప్పు ల చేసిన బీఆర్‌ఎస్‌ను ఓడించాలని ప్రజలు నిర్ణ యం తీసుకుని కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో విఫలం అయిందన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు భాస్కర్, విజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్, రమేష్‌రెడ్డి, నరేష్‌పాటిల్ పాల్గొన్నారు.

స్కూటీల కోసం పోస్టుకార్డుల ఉద్యమం



ఉద్యమాన్ని ప్రారంభిస్తున్న శ్రేయారెడ్డి తదితరులు

నారాయణఖేడ్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలను ఇస్తామని హామీ ఇచ్చారు. శనివారం హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఖేడ్‌లో బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం పోస్టుకార్డుల ఉద్యమాన్ని చేపట్టింది. బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రేయారెడ్డి విద్యార్థినులతో మాట్లాడారు. ప్రియాంక గాంధీ స్వయంగా ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని ఆరోపించారు. హామీని అమలు చేయాలని కోరుతూ విద్యార్థినులు ప్రియాంక గాంధీకి పోస్టుకార్డులు రాసి పంపారు. సంఘం నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంజాగౌడ్, స్థానిక నాయకులు అశోక్ రెడ్డి, మశ్చందర్, ప్రశాంత్‌సాగర్, చంద్రశేఖర్‌రెడ్డి, చింటూ, లక్ష్మన్‌నాయక్, భూమేష్, శంకర్‌నాయక్, ప్రమోద్‌గౌడ్, నరేష్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉద్యోగుల పక్షాన పోరాడుతా..

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దొడ్ల వెంకట్

సదాశివపేట(సంగారెడ్డి): పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేట్ ఉద్యోగుల తరఫున పోరాడుతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దొడ్ల వెంకట్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ ఉద్యోగులు టీచర్లు, చాలీచాలని వేతనాలతో జీవితాన్ని నెట్టుకొస్తున్నారని వారి తరఫున తెలంగాణ ప్రజాశక్తి పార్టీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ఒక్కసారి అవకాశమిస్తే సమస్యలు పరిష్కరించి నిరూపించుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మురళీ, యశ్వంత్, రాంరెడ్డి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి వెంకట్

ఉద్యోగం నుంచి తొలగించడం దుర్మార్గం

ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరాజ్యం



మాట్లాడుతున్న ఏఐటీయూసీ వెంకటరాజ్యం

సదాశివపేట(సంగారెడ్డి): తొలగించిన ఎంఆర్‌ఎఫ్ కార్మికులను యాజమాన్యం తక్షణమే విధుల్లోకి తీసుకొని పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరాజ్యం డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లలో మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేస్తే .. భయభ్రాంతులకు గురిచేసి ఉద్యోగంలో నుంచి తొలగించడం దుర్మార్గమన్నారు. పరిశ్రమ యజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకరప్ప, నాయకులు రమేష్, వెంకట్‌గౌడ్, లక్ష్మి, జ్యోతి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను రిపేరు చేయండి

ఝరాసంగం(జహీరాబాద్): ట్రాన్స్ ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టాలని మండలంలోని కుప్పానగర్ గ్రామ రైతులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం ఝరాసంగంలోని సబ్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేసి, ఏఈని నిలదీశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కుప్పానగర్, బర్దిపూర్ శివారులోని 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ గత వారం రోజుల క్రితం కాలిపోయిందని, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. మండలానికి సంబంధించిన మండల విద్యుత్ అధికారిణి సరళ రైతులకు అందుబాటులో ఉండడం లేదని, అధికారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఫోన్ చేస్తే స్పందించడం లేదని మండిపడ్డారు. ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో సుమారు 20 మంది రైతులకు గాను 70 ఎకరాలు సాగులో ఉన్న మొక్కజొన్న, గోధుమ, ఆలుగడ్డ, చెరుకు తదితర పంటలు కరెంట్ సరఫరా లేకపోవడంతో ఎండిపోతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు మల్లికార్జున్ , శివన్న, లాలన్న, సంతోష్, సంతు రెడ్డి, పాండు పాల్గొన్నారు.



ఏఈ‌ని ప్రశ్నిస్తున్న రైతులు

సమస్యల పరిష్కారానికి కృషి

జహీరాబాద్: పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జహీరాబాద్‌లో పట్టభద్రులు, కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన ఎన్నికల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీ సురేష్‌షెట్కార్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివసేన్‌రెడ్డి, ఐడీసీ మాజీ చైర్మన్ తన్వీర్, జహీరాబాద్ ఇన్‌చార్జి ఎస్.ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కరించేందుకు ముందుంటానన్నారు.